

22ND ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

నిష్పక్షపాత వార్తల నిజరూపం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 29-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 185 రూ॥ 6.00


# ఎమ్మెల్సీ బరిలో పెద్ది స్వప్న!?



## "బీఆర్ఎస్" పార్టీలో జరుగుతున్న చర్చ?

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి Exclusive

## "పెద్ది స్వప్న" తెలంగాణ ఉద్యమకారిణి!




చీఫ్ ఎడిటర్ కట్టా రాఘవేందర్ రావ్ 9063524136, 9908658888




- ఆశావహులు పెరిగి పోతున్నారు!
- అసమ్మతి పెరిగితే మొదటికే మోసం రావొచ్చు!
- పెద్ది స్వప్న ను బరిలోకి దింపితే అందరూ సహకరించొచ్చు!
- ఉన్నత విద్యా వంతురాలు!
- బలంగా ప్రచారం చేయాల్సిన అవసరం లేదు!
- పార్టీ యంత్రాంగమంతా కేంద్రీ కృతం కావాల్సిన పనిలేదు!
- పెద్ది సుదర్శన్ రెడ్డి మీద వున్న సానుభూతి బాగా పనిచేయొచ్చు!
- పార్టీ కార్యకర్తలు, నాయకులు విబేధాలు లేకుండా ముందుకు సాగొచ్చు!
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల దాక పెద్దన్న మీద సానుభూతి ఉండకపోవచ్చు!
- కాలం గడిస్తే సోలిపేట రామలింగారెడ్డి, జూబ్లీహిల్స్ మాగంటి లాంటి ఓటములు ఎదురు కావొచ్చు

## •నర్సంపేట ఇంచార్జ్ పోచంపల్లి ఎమ్మెల్సీ టిక్కెట్ స్వప్నకు ఇస్తే గెలుపు బాధ్యతలన్నీ భుజాన వేసుకోవొచ్చు!

### •పెద్ది స్వప్న కు టిక్కెట్ ఇస్తే పోచంపల్లి లాంటి వారు గెలుపు బాధ్యతలు తీసుకోవచ్చు!

**హైదరాబాద్, నేటిధాత్రి:**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చే సార్వత్రిక ఎన్నికల మీద ప్రభావం చూపించే అవకాశం మెండుగా వుంది. అందువల్ల అభ్యర్ధుల ఎంపిక ఆచితూచి చేయాల్సిన అవసరం అన్ని పార్టీలకు వుంది. గెలుపు అవకాశాలున్నాయన్న వాతావరణం బిఆర్ఎస్‌కు మెండుగానే కనిపిస్తోంది. అయినంత మాత్రాన ఎవరిని నిలబెట్టినా గెలుస్తామన్న నిర్ణయం తీసుకోవద్దని పార్టీ నాయకులు కొంత మంది అంటున్నారు. అంతే కాకుండా బిఆర్ఎస్ అధినేత మనసులో కూడా మరింత మంది పేర్లు వున్నాయని అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రచారం కేవలం పార్టీ పరంగానే కాని, అభ్యర్ధి పరంగా కాదని పార్టీ నాయకులు అంటున్నారు. అయితే ఎవరి పేరు ప్రకటిస్తారనేదానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంటోంది. ప్రస్తుతం ప్రధానంగా వినిపిస్తున్న పేర్లలో పెద్ది సుదర్శన్‌రెడ్డి సతీమణి పెద్ది స్వప్న పేరును కూడా పార్టీ పరిశీలిస్తుందని సమాచారం. ఎందుకంటే ఆమె తెలంగాణ ఉద్యమ కారిణి. కాకతీయ యూనివర్సిటీ తరపున పోరాటం చేసిన ఉద్యమ కారుల్లో ఆమె ముందుండి నడిచారు. పైగా రాజకీయంగా కూడా ఆమెకు ఎంతో కొంత అనుభవం వుంది. జడ్పీటీసిగా కూడా ఆమె గతంలో గెలిచారు. జిల్లా పరిషత్‌లో పార్టీ నాయకురాలిగా పనిచేశారు. అటు రాజకీయాలు, ఇటు పాలనపై కూడా ఆమెకు పట్టుంది. నిరుద్యోగుల సమస్యలపై ఆమెకు ప్రత్యక్ష అనుభవం వుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో కూడా తెలంగాణ ఆవశ్యకతపై అవహాన వుంది. యువత , నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలు తెలుసు. వాటిపై సభలో మాట్లాడాలన్నా పట్టభద్రుల సమస్యలపై అవగాహన వున్నవాళ్లు కావాలి. పైగా ఆమె దళిత సామజిక వర్గానికి చెందిన మహిళ కావడం గమనార్హం. బిఆర్ఎస్ గత ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇద్దరూ ఉన్నత వర్గాలకు చెందిన అభ్యర్ధులను రంగంలోకి దింపారన్న అపవాదు వుంది. ఇప్పుడు సామాజిక న్యాయం పాటిస్తారన్న ఆలోచన చేస్తారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముఖ్యంగా నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లా ల విషయానికి వస్తే గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లోనూ ఉన్నత వర్గాలకే టిక్కెట్లు ఇవ్వడం జరిగింది. మండలి పునరుద్దరించిన తర్వాత జరిగిన రెండు సార్లు కపిలవాయి దిలీప్ కుమార్‌కు ఇచ్చారు. ఒకసారి ఎస్ ఆర్ విద్యా సంస్థల అదినేత వరదారెడ్డికి ఇచ్చారు. తర్వాత రెండుసార్లు ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డికి ఇచ్చారు. గత ఎన్నికల్లో రాకేష్ రెడ్డికి ఇచ్చారు. ఇప్పుడైనా సరే నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ టికెట్ బడుగులకు ఇవ్వాలని పార్టీ నాయకులు కోరుతున్నారు. ఇక్కడ మరో అంశం కూడా తెరమీదకు వస్తోంది. గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరుకే నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాని ఎప్పుడూ వరంగల్‌కే దక్కుతోందని, నల్లగొండను విస్మరిస్తున్నారన్న వాదనలు కూడా వున్నాయి. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో నల్గొండ నుంచి పోటీ పడేందుకు పార్టీ నాయకులు సిద్దంగా వున్నా అగ్ర కులాలకు చెందిన వారికి ఇవ్వడాన్ని స్వాగతించమని అంటున్న వాళ్లు పెరుగుతున్నట్లు చెబుతున్నారు. ఏరకంగా చూసినా వరంగల్ పట్టభద్రుల అభ్యర్ధి ఎంపిక పెద్ది స్వప్నకు ఇస్తే బిఆర్ఎస్ గెలుపు నల్లేరు మీద నడకఅవుతుందని అంటున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఉద్యమ బంధం బలంగా వుంది. ఇటు జనగామ నుంచి మొదలు, అన్ని జిల్లాలు, నియోకవర్గాలలో ఎంతో మంది పట్టభద్రులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులతో పెద్ది సుదర్శన్‌రెడ్డికి అనుబంధం వుంది. పెద్ది సుదర్శన్‌రెడ్డి చనిపోవడంతో ఆ కుటుంబం మీద విపరీతమైన సానుభూతి వుంది. ఆ కుటుంబం వీదిన పడిందన్న సానుభూతి విపరీతంగా వుంది. ఆ సమయంలో ఎమ్మెల్సీ టికెట్ పెద్ది స్వప్నకు ఇస్తే ఆ సానుభూతి ఎంతో పనిచేస్తుంది. అయితే కాలం గడుస్తుంటే ఆ సానుభూతి తగ్గిపోవచ్చు. మాయమైపోవచ్చు. వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాలు మారిపోవచ్చు. జనం కూడా పెద్దిని గుర్తు చేసుకోకపోవచ్చు. జనం నాడిని ఎప్పుడూ పూర్తిగా అంచనా వేయలేం. ఎందుకంటే కాలం గడిస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో గతంలో బిఆర్ఎస్ అనుభవపూర్వకంగా చూసిందే. తెలంగాణ ఉద్యమాన్ని ఆది నుంచి మోస్తూ, కేసిఆర్‌కు ఎంతో సన్నిహితంగా వుంటూ వచ్చిన దుబ్బాక మాజీ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి చనిపోయినప్పుడు ఆయన సతీమణికి బిఆర్ఎస్ టికెట్ ఇచ్చింది. రామలింగారెడ్డి మీద సానుభూతి వుంటుందని అంచనా వేసుకున్నారు. కాని ఆ ఉప ఎన్నికల చాలా ఆలస్యమయ్యే సరికి ప్రజలు ఆ సమయంలో మారిన రాజకీయ పరిస్దితుల్లో బిఆర్ఎస్‌ను ఓడించారు. బిజేపిని గెలిపించారు. అక్కడ సానుభూతి కనుమరుగౌతోంది. మరే ఇతర నాయకుడిని నిలబెట్టినా గెలిచే అవకాశం వుందని ఎంత మంది చెప్పినా ఆ సమయంలో కేసిఆర్ వినిపించుకోలేదు. ఇటీవల జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ అదే జరిగింది. పరిస్దితులను అంచనా వేసుకొని అభ్యర్ధుల ఎంపిక చేసుకోవాల్సిన సమయంలో తొందరపాటు నిర్ణయాలు వల్ల రెండు ఉప ఎన్నికలు ఓడిపోవడం జరిగింది. బిఆర్ఎస్ బలంగా వున్న కంటోన్ మెంట్‌లో సాయన్న కుటుంబానికి పదే పదే ప్రాదాన్యతన్విడం కూడా జనం వద్దనుకున్నారు. బిఆర్ఎస్‌ను ఓడించారు. అలాగే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గత ఎన్నికల్లో అందరికన్నా ఎక్కువ మెజార్టీతో గెలిచిన మాగంటి గోపీనాధ్ మరణంతో ఉప ఎన్నిక వచ్చింది. కాని ఏమైంది. ఆరు నెలల్లో సానుభూతి లేకుండాపోయింది. అయితే అటు సోలిపేట రామలింగారెడ్డి, సాయన్న మరణం, మాగంటి గోపీనాధ్ మరణాలు సహజ మరణాలు కావడం వల్ల జనంలో సానూభూతి పనిచేయలేదు. కాని పెద్ది సుదర్శన్‌రెడ్డి హఠాన్మరణాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. జనం గుండెల్లో నిలిచిన నాయకుడు అకస్మాత్తుగా అదృష్యం కావడాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, నాయకులు, బిఆర్ఎస్ కార్యకర్తలే కాదు, తెలంగాణ వాదులంతా తల్లడిల్లిపోయారు. పెద్ది మరణంతో సానుభూతి ఎలా పెల్లుబికిందో తెలియంది కాదు. అందువల్ల ఇలాంటి సమయంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ది స్వప్నను బరిలోకి దింపితే గెలిచే అవకాశాలు నూటికి నూరు శాతం వుంటాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల దాకా ఆగడం కన్నా, అందివచ్చిన సమయంలోనే పెద్ది స్వప్నకు అవకాశం కల్పిస్తే బాగుంటుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది. ఎమ్మెల్సీ ఎన్నికలకు అయ్యే ఖర్చు కూడా ప్రస్తుతం పార్టీయే పెట్టుకుంటుందన్నది అందరికీ తెలిసిందే. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్ధికి ఎంత ఖర్చు చేసినా గెలవలేదు. అలాంటప్పుడు అదే శ్రమ పెద్ది స్వప్న కోసం పడితే ఆమెకు రాజకీయం జీవితం ఇచ్చినట్లు అవుతుంది. పెద్ది సుదర్శన్‌రెడ్డికి పార్టీ ఘన నివాళి అర్పించినట్లు వుంటుంది. పెద్ది సేవలు జనం మర్చిపోకుండా వుంటుంది. నిజం చెప్పాలంటే నర్సంపేట నియోజకవర్గం రెడ్డి సామాజిక వర్గ ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. పెద్ది సుదర్శన్‌రెడ్డి, కులాంతర వివాహం చేసుకున్నారు. ఆయన బతికి వుంటే పరిస్థితి వేరేలా వుండేది. కాని ఇప్పుడు పెద్ది స్వప్న విషయంలో రెడ్డి సమాజిక వర్గమే ఆమెను ఆదరిస్తుందన్న నమ్మకం లేదు. రాజకీయాల్లో అది సాద్యం కాదు. ఆమెను ఉన్నత వర్గానికిచెందిన మహిళగా ఆదరించేందుకు రెడ్డి సామాజిక వర్గం ముందుకు రాదు. ఇది చేదుగా అనిపించినా, కఠోరమైన వాస్తవం ఇదే. ఎలాగూ నర్సంపేట నియోజకవర్గానికి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని నియమించారు. ఆయనను వచ్చే ఎన్నికల్లో నర్సంపేట నుంచి బరిలోదింపితే బిఆర్ఎస్ తిరుగుడందు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ది స్వప్న బరిలో నిలిపితే ఆమె గెలుపు బాధ్యతలు పోచం పల్లి శ్రీనివాస్‌రెడ్డియే తన భుజనా వేసుకుంటారు. ఉమ్మడి వరంగల్‌జిల్లా నాయకులే కాదు, ఖమ్మం, నల్గొండ జిల్లాల నాయకులు కూడా పూర్తి స్థాయిలో పనిచేస్తారు. ఆమెను గెలిపించుకుంటారు. ఇప్పుడు గెలుపు అనేది బిఆర్ఎస్‌కు ఎంతో అవసరం. గెలుపు అనేది అత్యంత ముఖ్యం. ఏ మాత్రం పట్టభద్రుల ఎమ్మెల్సీ చేయి జారినా బిఆర్ఎస్ గ్రాఫ్‌కు ఇబ్బందికరం. తెలంగాణ అంతా సారే కావాలంటున్నది. కారే రావాలంటున్న వేళ, అభ్యర్ధి ఎంపిక కూడా ఎంతో ముఖ్యమని పార్టీ నాయకులే అంటున్నారు. పెద్ది స్వప్నను ఎంపిక చేస్తే గెలుపు గ్యారెంటీ అంటున్నారు.

- ముఖ్యంగా కొంతమంది నాయకులు స్వప్న గెలుపును భుజాల మీద వేసుకొని గెలిపించొచ్చు!
- ఎమ్మెల్సీ గా పెద్ది స్వప్న గెలిస్తే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు తిరుగు వుండక పోవొచ్చు!
- నర్సంపేట పేట రెడ్డి సామజిక వర్గానికి పెట్టని కోట!
- కాలం గడిస్తే నర్సంపేట పేటలో సానుభూతి మాయం కావొచ్చు?
- వేడి మీద ఉన్నపుడే ఇనుము వంచాలి!
- **పెద్దన్న మీద సానుభూతి ఇప్పుడే వినియోగించుకోవాలి!**
- అసెంబ్లీ ఎన్నికల్లో స్వప్న ను బరిలో దింపినా రెడ్డి సామజిక వర్గం సహకరించక పోవొచ్చు!
- మండలి ఏర్పాటైనా నుంచి పట్ట భద్రుల ఎమ్మెల్సీ వరంగల్ కే దక్కుతుందన్న ఆందోళన నల్లగొండ నాయకుల్లో కనిపిస్తోంది!
- మొదట్లో కపిలవాయి దిలీప్ కుమార్ కు ఇచ్చారు!
- వరంగల్, ఖమ్మం కు అవకాశం కల్పించారు?
- ఇక అప్పటి నుంచి వరంగల్ కే వరుసగా ఇస్తూ వస్తున్నారు!
- ఒకసారి వరదా రెడ్డి కి ఇచ్చారు?
- రెండు సార్లు పల్లా రాజేశ్వర రెడ్డికి ఇచ్చారు!
- గత ఎమ్మెల్సీ కూడా రెడ్డి సామజిక వర్గానికే ఇచ్చారు!
- ఇప్పుడు కూడా రెడ్డి కేనా అనే ప్రశ్నలు రావొచ్చు!
- **అందుకే స్వప్న కు ఎమ్మెల్సీ ఇస్తే అందరి సహకారంతో "బిఆర్ఎస్" గెలువొచ్చు.**
- సామజిక న్యాయం చేసినట్లు ప్రచారం చేసుకోవొచ్చు!
- **సిట్టింగ్ ఎమ్మెల్సీ మల్లన్న ప్రభావం కూడా తగ్గించొచ్చు!**
- **గెలుపు అంచులలో వున్న "బీఆర్ఎస్" చేజేతులా ఓటమి కొని తెచ్చుకోవొద్దు!**



22ND ANNIVERSARY
2004-2026

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

గురువారం 29-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 185 రూ॥ 6.00



## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు!




కీలక శాఖలకు కొత్త అధికారులు..
పలువురికి అదనపు బాధ్యతలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో పాలనా యంత్రాంగంలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ బదిలీలు,

08 లో

## నిరుద్యోగ యువతకు 'పీఎస్ఆర్ యువనేస్తం' భరోసా!

- ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగావకాశాలు కోల్పోకూడదనే సంకల్పం
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలోచనకు ప్రశంసలు



నేటిధాత్రి ప్రత్యేక కథనం:
ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్నా.. కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఖర్చులు భరించలేక ఎంతోమంది నిరుద్యోగ

08 లో



# హైదరాబాద్‌కు నీటి గండం రానివ్వొద్దు!





- ఎల్‌నినో నేపథ్యంలో సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- నవంబర్ 1 నుంచి శుద్ధి చేసిన నీటి వినియోగ నిబంధనలు అమలు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాజధాని హైదరాబాద్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావాల నేపథ్యంలో క్యూర్ పరిధిలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని స్పష్టం చేశారు.

### శుద్ధి చేసిన నీటికే ప్రాధాన్యం

సచివాలయం, సీఎంఓ, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు సహా ప్రభుత్వ కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణకు శుద్ధి చేసిన నీటిని వినియోగించాలని సీఎం సూచించారు. పార్కులు, రోడ్ల శుభ్రత, భవన నిర్మాణాల్లోనూ ఈ నీటినే వాడే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రైవేటు ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.

### నాణ్యతపై రాజీ వద్దు

ఎస్టీపీల్లో అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలతో నీటిని శుద్ధి చేయాలని, ప్రతి ప్లాంట్ వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. అన్ని కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్లాంట్ల నిర్వహణకు సౌర విద్యుత్ వినియోగించే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థతో పాటు ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని, ప్రజల్లో అవగాహన పెంచాలని తెలిపారు.

### 26 కేంద్రాల నుంచి సరఫరా

ప్రస్తుతం 26 ఎస్టీపీల నుంచి గ్రీన్ ట్యాంకర్ల ద్వారా శుద్ధి చేసిన నీటిని పంపిణీ చేస్తున్నామని జలమండలి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వినియోగదారుల నుంచి రవాణా ఖర్చు మాత్రమే వసూలు చేస్తూ నీటిని ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్టీపీల నిర్వహణ, శుద్ధి చేసిన నీటి వినియోగానికి సంబంధించిన ఆదేశాలు నవంబరు 1 నుంచి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## ప్రజల జీవితాల్లో మార్పే ఏఐ లక్ష్యం!

- ప్రభుత్వ సేవల్లో వేగం పెంచాలి.. ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం
- 'ఏఐ సాక్షమ్'తో ఉద్యోగుల సామర్థ్యం పెంపు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కృత్రిమ మేధ (ఏఐ)

08 లో



## మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు అడ్డంకులా?

- బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్‌పై హరీశ్‌రావు ఆగ్రహం
- కరవు రైతులను పట్టించుకోకుండా రూ. 1.50 లక్షల కోట్ల ఖర్చా?

హైదరాబాద్, నేటిధాత్రి:
మూసీ ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేయడాన్ని మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. ప్రతిపక్ష నేతలను నిర్బంధిస్తూ ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తున్నారని 'ఎక్స్' వేదికగా విమర్శించారు. కరవుతో ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. మూసీ ప్రక్షాళనకు రూ. 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్న ప్రభుత్వం.. కరవు బాధిత రైతులను ఎందుకు ఆదుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు పోలీసులను ఉపయోగిస్తున్నారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో ప్రజాధనం దుర్వినియోగం చేసే ప్రయత్నాలను అడ్డుకుంటామని పేర్కొన్నారు. హౌస్ అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ధర్నా చౌక్ ఎత్తేసి.. ఇప్పుడు ప్రజాస్వామ్యమా?

**బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు**

ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ పోరాటం.. రైళ్ల కేటాయింపులో కేంద్రం వివక్ష తగదు



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు గతంలో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో నిరసనలకు అవకాశం లేకుండా చేసినవారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం

08 లో

## జోరు వానలోనూ రక్తదానానికి పోటెత్తిన అభిమానులు!

**పొంగులేటి జన్మదినం సందర్భంగా ఖమ్మంలో శిబిరం**



ఖమ్మం, నేటిధాత్రి:
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన

08 లో

## అరెస్టు చేయకుండా ఉండేందుకు రూ.10 లక్షల డిమాండ్!




- బంజారాహిల్స్ ఎస్ఐ విజయ్‌పై ఏసీబీ కేసు
- చీటింగ్ కేసులో నోటీసుల పేరుతో డబ్బులడిగినట్లు ఆరోపణలు

హైదరాబాద్, నేటిధాత్రి:
చీటింగ్ కేసులో అరెస్టు

08 లో







నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



గురువారం 29-10-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 185 రూ॥ 6.00





# అధికారుల ఆటలో అరటి పండ్లు మిల్లర్లు!

## అక్రమాలు చేయడమెందుకు.. అధికారులకు లంచాలివ్వడమెందుకు!




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- తప్పులు చేసి దొరికి పోవడమెందుకు!
- తలవంపులు తెచ్చుకోవడం ఎందుకు?
- మిలర్లు మింగారు.. అధికారులు పంచుకున్నారు!
- మిలర్లు జైలు పాలవుతున్నారు.. అధికారులే దగ్గరుండి అరెస్టులు చేయిస్తున్నారు!
- అధికారులను నమ్ముకొని మిలర్లు నిండా మునిగారు!
- అధికారుల మీద నమ్మకంతో అడ్డు అదుపు లేకుండా అక్రమాలు చేశారు!
- ప్రభుత్వం కళ్ళు గప్పి ధాన్యం అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు!
- ఎల్ల కాలం సంపాదన ఇలాగే ఉంటుందని భ్రమ పడ్డారు!
- టైమ్ చూసి పాలకులు కేసులు నమోదు చేస్తున్నారు!
- సమాజం దృష్టిలో దొంగలనిపించు కున్నారు!
- కేసులతో నేరస్తులయ్యారు! కటకటాలు లెక్కిస్తున్నారు!
- జైలు పాలయ్యి పరువు పోగొట్టుకుంటుంటున్నారు!

## "నేటిధాత్రి" మొదటి నుంచి హెచ్చరిస్తూనే వుంది!

- అధికారులతో కుమ్మక్కు కొంప ముంచుతుందని అనేక సార్లు "నేటిధాత్రి" చెబుతూనే వుంది!
- ఆహార భద్రతా చట్టాలతో మిలర్లు ఆటలొద్దని "నేటిధాత్రి" చెప్పడం జరిగింది!
- ఆహార భద్రత చట్టాలు ఎంత కఠినంగా ఉంటాయో "నేటిధాత్రి" అనేక సార్లు రాసింది!
- "నేటిధాత్రి" సూచనలు పెడ చెవిన పెట్టారు!
- మెడ మీదికి తెచ్చుకున్నారు! కేసుల దాక వచ్చారు!
- ఆశకు కూడా హద్దుండాలి.. అక్రమ సంపాదనకు భయముండాలి!


## పూర్తి వార్త రేపటి మీ నేటిధాత్రిలో

## నేటిధాత్రి కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు

**▸▸ప్రజా సమస్యలపై అధికారుల స్పందన..ప్రజల హర్షం...**



**పరకాల, నేటిధాత్రి:** నేటిధాత్రి దినపత్రికలో ప్రచురితమైన కనిపిస్తున్న సమస్య కనిపించని పరిష్కారం అనే కథనానికి పరకాల మున్సిపల్ అధికారులు స్పందించారు.పట్టణంలోని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన కథనంపై అధికారులు స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు పోషిస్తున్న పాత్రకు ఈ స్పందన నిదర్శనంగా నిలుస్తోంది.ప్రజా సమస్యలపై అధికారులు స్పందించడం ప్రజల్లో ఆశలు చిగురింపజేస్తోంది.ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి,వాటి పరిష్కారానికి అధికారులు చొరవ చూపడం అభినందనీయమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సమస్యను వెలుగులోకి తీసుకురావడం పత్రిక బాధ్యత దానిపై స్పందించి పరిష్కార దిశగా అడుగులు వేయడం అధికారుల బాధ్యత.ప్రజల గొంతుకగా నిలిచిన నేటి ధాత్రి కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించడం సానుకూల పరిణామం.ప్రజా సమస్యల పరిష్కారమే అంతిమ లక్ష్యంగా అధికారులు ముందుకు సాగాలని పట్టణ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

**▸▸ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి.**



**ములుగు, నేటిధాత్రి:** అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క అప్రమత్తం చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

## కోదాడ రూరల్ నూతన సీఐ కి బిజెపి నాయకుల సన్మానం!



**కోదాడ, నేటిధాత్రి:** కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారెడ్డి ని బుధవారం కోదాడ పట్టణ బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరతమాత చిత్రపటాన్ని బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రవాస్ కన్వీనర్ జల్లా జనార్దన్ రావు, కోదాడ పట్టణ బిజెపి నాయకులు ఏపూరి సత్యరాజు, గుమ్మడివల్లి సోమయ్య, కనకాచారి, సాంబయ్య, కుదుమూరి విశ్వేశ్వరరావు, ఎలమర్తి అరవింద మరియు తదితరులు నాయకులు కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

## రాజేష్ యాదవ్ పై విమర్శలు చేయడం సరికాదు:

### బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి పవన్

**▸▸కాంగ్రెస్ యువ నాయకుడు రాజేష్ యాదవ్ పై వస్తున్న విమర్శలను ఖండించిన బొడ్డుపల్లి పవన్.**

**▸▸కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ, ప్రజల్లో తిరుగుతున్న నాయకుడి పై బురద జల్లడం తగదని మండిపాటు.**



**కోదాడ, నేటిధాత్రి:** కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న యువ నాయకుడు రాజేష్ యాదవ్ పై కొందరు పనిగట్టుకుని చేస్తున్న విమర్శలు చేయడం సరికాదని సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం బీసి విద్యార్థుల సంఘం అధ్యక్షులు బొడ్డుపల్లి పవన్ తీవ్రంగా మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో రాజేష్ యాదవ్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తూ విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొడ్డుపల్లి పవన్ మాట్లాడుతూ.. రాజేష్ యాదవ్ మొదటి నుంచి కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తున్న నిఖార్సైన నాయకుడని కొనియాడారు. గతంలో విద్యార్థి సంఘం (ఎన్ఎస్ యు ఐ) నాయకుడిగా విద్యార్థి లోకం తరపున పోరాడటమే కాకుండా, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తొర్రూర్ పట్టణ వాసిగా బాధ్యతలు చేపట్టి పార్టీ జెండాను రెపరెపలాడించారని గుర్తు చేశారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలోనూ.. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రాణాలకు తెగించి పార్టీ బలోపేతం కోసం రాజేష్ యాదవ్ కృషి చేశారని కొనియాడారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతూ ప్రజల గుండెల్లో యువ నాయకుడిగా రాజేష్ యాదవ్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పవన్ తెలిపారు. అలాంటి నిబద్ధత గల నాయకుడి ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కొందరు అనవసర విమర్శలు చేస్తున్నారని ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. పార్టీ కోసం రక్తం చిందించిన యువ నాయకుడికి బీసి విద్యార్థి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా బొడ్డుపల్లి పవన్ స్పష్టం చేశారు.

## మిరప తోటలలో 20 రోజులకే చిరిగిన మల్చింగ్ కవర్లు

**▸▸మిరప తోట కు ఎకరాకు రూ.20 వేల పెట్టుబడి నష్టం...**

**▸▸మిరప తోట రైతులను మోసం చేసిన కంపెనీ యజమాన్యం...**

**▸▸నాణ్యతపై విచారణ జరిపి న్యాయం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసిన రైతులు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** మిరప పంట సాగులో పెట్టుబడులు పెరిగి ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిరప రైతులకు మల్చింగ్ కవర్ల రూపంలో మరో నష్టం ఎదురైంది. వేల రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన కవర్లు పొలాల్లో వేసిన 20 రోజులు కూడా గడవకముందే చిరిగిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు సుమారు రూ.20 వేల వరకు ఖర్చు చేసినా ఆశించిన ప్రయోజనం దక్కలేదని ఆవేదన చెందుతున్నారు. భూపాలపల్లి రూరల్ మండలం దూదేకులపల్లి, గొల్లబుద్ధారం తదితర సమీప గ్రామాలకు చెందిన పలువురు రైతులు ఏబి గ్రీన్ జోన్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి చెందిన మల్చింగ్ కవర్లను కొనుగోలు చేసి మిరప పంట పొలాల్లో వినియోగించారు. ఎకరాకు సుమారు రూ.15 వేలతో కవర్లు కొనుగోలు చేయగా, వాటిని పొలాల్లో పరిచేందుకు కూలీలకు మరో రూ.5 వేల వరకు ఖర్చు చేసినట్లు రైతులు తెలిపారు. ఈ ప్రాంతంలో సుమారు 100 ఎకరాల వరకు కవర్లు వినియోగించినట్లు పేర్కొన్నారు.

**▸▸మిరప తోటలో 20 రోజులకే చినిగిన కవర్లు....** కలుపు నివారణ, నేలలో తేమ సంరక్షణతో పాటు పంట నిర్వహణ సులభతరం అవుతుందనే ఉద్దేశంతో రైతులు మల్చింగ్ కవర్లను వినియోగిస్తుంటారు. అయితే, పొలాల్లో పరిచిన కొద్ది రోజులకే కవర్లు పలుచోట్ల చినిగిపోవడం, పగుళ్లు ఏర్పడటం జరుగుతోందని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో కవర్ల కోసం పెట్టిన పెట్టుబడితో పాటు వాటిని పరిచేందుకు చేసిన కూలీ ఖర్చు కూడా వృథా అయిందని వాపోతున్నారు. మళ్లీ కొత్త కవర్లు వేయాల్సి వస్తే అదనపు ఆర్థిక భారం తప్పదని ఆందోళన చెందుతున్నారు.

**▸▸ఫోన్ చేసినా స్పందన లేదంటూ ఆరోపణలు....** కవర్లు దెబ్బతిన్న విషయాన్ని కంపెనీ ప్రతినిధులు, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. రైతుల నుంచి డబ్బులు తీసుకుని ఉత్పత్తులు విక్రయించిన కంపెనీ, సమస్య ఎదురైనప్పుడు బాధ్యత తీసుకోవాలని కోరుతున్నారు.సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి కవర్ల నాణ్యతను పరీక్షించాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## వరి విత్తనాల ఫలితంపై రైతుల ఆందోళన



**▸▸ఫర్టిలైజర్ దుకాణం ఎదుట బైఠాయింపు....**

**▸▸విత్తనాల నాణ్యతపై విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్....**

**పరకాల, నేటిధాత్రి:** వరి సాగులో ఆశించిన ఫలితాలు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శాయంపేట మండలంలోని జోగంపల్లి,మైలారం,పెద్దకోడెపాక గ్రామాలకు చెందిన పలువురు రైతులు పరకాల పట్టణంలోని విక్రమ్ ఫర్టిలైజర్ దుకాణం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.కొద్ది నెలల క్రితం సిద్ధి 44 రకం వరి విత్తనాలను సుమారు 150 ఎకరాల్లో సాగు చేశామని,వేలరూపాయలు పెట్టుబడి పెట్టినా ఇప్పటివరకు పంట గొలుసు కూడా వేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**▸▸విత్తనాల నాణ్యతపై విచారణ జరపాలి....** తాము సాగు చేసిన విత్తనాలతో ఆశించిన ఫలితాలు రాలేదని పేర్కొన్న రైతులు,విత్తనాల నాణ్యతపై వ్యవసాయ శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి,ఆశించిన స్థాయిలో ఎదుగుదల లేకపోవడానికి గల కారణాలను శాస్త్రీయంగా నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.విచారణలో విత్తనాల నాణ్యతా లోపాలు ఉన్నట్లు తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,పంట నష్టాన్ని అంచనా వేసి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.సమస్య పరిష్కారమయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.రైతుల ఆవేదనపై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి,క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.విచారణలో వెల్లడయ్యే అంశాల ఆధారంగా తగిన చర్యలు తీసుకొని,అర్హులైన రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## చీకట్లోనే నవజాత శిశువులకు వ్యాక్సిన్లు!



**▸▸కనీస వసతులు కరువు.. మల్యాల హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ దుస్థితి...**

**చందుర్తి, నేటిధాత్రి:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్‌లో కనీస మౌలిక వసతులు లేకపోవడంతో బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సదుపాయం లేకపోవడం, సరైన వెలుతురు అందకపోవడంతో బయట చలిలోనే పిల్లలకు టీకాలు వెయ్యాల్సి వస్తుంది , బాలింతలు కూర్చోవడానికి తగిన కుర్చీలు లేకపోవడం వంటి సమస్యలు నెలకొన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లోనే నవజాత శిశువులకు వ్యాక్సిన్లు వేస్తుండటంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తగినంత వెలుతురు లేకుండా టీకాలు వేస్తున్న సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. చిన్నారుల ఆరోగ్యానికి సంబంధించిన టీకాల కార్యక్రమాన్ని సురక్షితమైన వాతావరణంలో నిర్వహించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.



**▸▸అధికారులు స్పందించాలి..** సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆరోగ్య కేంద్రంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, తగిన వెలుతురు కోసం విద్యుత్ బల్బులు అమర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు కూర్చోవడానికి అవసరమైన కుర్చీలను ఏర్పాటు చేసి, ఆరోగ్య కేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ ఓట్లు నమోదు చేయించిన నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 30 వార్డు రెడ్డి కాలనీలో ఇంటి ఇంటికి తిరుగుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరు నమోదు చేయించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో రానున్న వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 30వార్డు ఇంచార్జి జక్కం రవి కుమార్ వార్డు అధ్యక్షుడు కేటి చిత్రాజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మాడ హరీష్ రెడ్డి నాయకులు చిన్నాలా ప్రవీణ్ పెరటి అభిలాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## టేకుమట్లలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు!

**▸▸వివో ఆఫీస్ బిల్లింగ్, అంగన్వాడీ కేంద్రాల పనులు ప్రారంభానికి నోచుకోలేదు....**

**▸▸సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్....**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, శిలాఫలకాలకే పరిమితమయ్యాయని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, మండల కార్యదర్శి అశ్వద్ధామ విమర్శించారు. టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వివో ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణంతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు సైతం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని వారు పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు శంకుస్థాపనలు చేయడం, శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికే పరిమితమవుతున్నారని వారు విమర్శించారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రచారం చేసుకోవడంపై చూపుతున్న శ్రద్ధను, పనులు ప్రారంభించి పూర్తి చేయడంలో చూపడం లేదని మండిపడ్డారు.ప్రజాధనం, ప్రజా అవసరాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు అన్నారు. వివో ఆఫీస్ బిల్డింగ్‌తో పాటు అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శిలాఫలకాలకే పరిమితం కాకుండా ప్రజలకు వాస్తవంగా ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు కోరారు.

## ఉమ్రా యాత్ర ముగించుకుని స్వదేశానికి చేరుకున్న 50 మంది యాత్రికులు

**▸▸శంషాబాద్ ఎయిర్‌పోర్టులో కుటుంబ సభ్యుల ఘన స్వాగతం....**



**రాజేంద్రనగర్, నేటిధాత్రి:** పవిత్ర ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని 50 మంది యాత్రికులు క్షేమంగా స్వదేశానికి చేరుకున్నారు. శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న యాత్రికులకు వారి కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. 15 రోజుల క్రితం భారత్ నుంచి ఉమ్రా యాత్రకు బయలుదేరిన యాత్రికులు మక్కా, మదీనా పుణ్యక్షేత్రాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాత్రికులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు తలెత్తవచ్చనే ఆందోళనల నేపథ్యంలో, భారతీయులందరూ సురక్షితంగా, సంతోషంగా ఉండాలని మక్కా, మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. ఎలాంటి పరిస్థితులనైనా ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. తమ 15 రోజుల యాత్రలో ఎలాంటి అసౌకర్యాలు ఎదురుకాలేదని యాత్రికులు తెలిపారు. ఆల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ సంస్థ వసతి, భోజనం, రవాణా తదితర సౌకర్యాలను సమర్థవంతంగా ఏర్పాటు చేసిందని, సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్రా యాత్ర ద్వారా ఎంతో ఆధ్యాత్మిక అనుభూతి పొందామని, ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒకసారైనా పవిత్ర ఉమ్రా యాత్ర చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆల్మిజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ, యాత్రికులు సురక్షితంగా యాత్రను పూర్తి చేసుకుని తిరిగి రావడం సంతోషంగా ఉందని తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారు

**▸▸మాజీ ఎంపీటీసీ బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి....**

**▸▸సింగల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజి రెడ్డి....**



**ముత్తారం, నేటిధాత్రి:** మత్తు పదార్థాలు బానిసలై యువత చెడిపోతున్న సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ముత్తారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు బుధవారం కిషన్ రెడ్డి సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలో భాగంగా యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై గ్రామాలలో వీరంగం సృష్టిస్తూ ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారని, గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని అధికారులకు తెలిసిన చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అలాగే మండలంలో ఎన్నో దొంగతనాలు జరిగాయనీ పలు మార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ అధికారులలో స్పందన లేదని , కొన్ని రోజుల క్రితం ఓ గ్రామంలో మత్తులో యువకులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారని దాంతో గ్రామాలలో ప్రజలు అభద్రత భావంతో భయాందోళనలకు గురవుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గంజాయి లాంటి మత్తు పదార్థాలను నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కిషన్ రెడ్డి రాజిరెడ్డి కోరారు

## మొగుళ్లపల్లి ZPHSలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన - ఈ-వ్యర్థాల సేకరణకు శ్రీకారం




**▸▸ఎలక్ట్రానిక్ వ్యర్థాలతోనే కాలుష్యం - చెత్తగా భావించకుండా రీసైక్లింగ్ చేయాలి: MEO కుమారస్వామి, NCC అధికారి రాజయ్య....**

**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ-వ్యర్థాల సేకరణ మరియు అవగాహన కార్యక్రమం జరిగింది. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్. భాగ్యశ్రీ, ఎన్సీసీ అధికారి గుండెల్లి రాజయ్య లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఎన్సీసీ క్యాడెట్లు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. "ఈ-వ్యర్థాలను బాధ్యతయుతంగా నిర్వహిద్దాం - పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అనే నినాదాలతో ర్యాలీ సాగింది. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్సీసీ అధికారి గుండెల్లి రాజయ్య మాట్లాడుతూ, ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం విపరీతంగా పెరిగిందని, పాత మొబైల్స్, కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు, టీవీలు, ప్రింటర్లు, చార్జర్లు, బ్యాటరీలు వంటివి ఈ-వ్యర్థాలుగా మారుతున్నాయని వివరించారు. ఈ రోజుల్లో ఈ వస్తువులు లేకుండా సమాజం నడవలేని పరిస్థితి వచ్చిందని, అయితే వాటితో పాటు ప్లాస్టిక్, పురుగు మందులు, ఫ్యాక్టరీ వ్యర్థాలతో ప్రకృతి కలుషితమవుతుందన్నారు.ప్రకృతి ప్రసాదించిన గాలి, నీరు, నింగి, నిప్పు, నేలలే మానవ మనుగడకు ఆధారమని, వీటిలో ఏ ఒక్కటి దెబ్బతిన్నా జీవనం అస్తవ్యస్తమవుతుందని హెచ్చరించారు. మానవుల స్వార్థం, అనాలోచిత నిర్ణయాల వల్లనే భూమిపై వనరులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి మాట్లాడుతూ, "ఓన్లీ వన్ ఎర్త్ - ఒకే ఒక్క భూమి" అనే నినాదాన్ని విద్యార్థులు గుర్తుంచుకోవాలని, ఈ-వ్యర్థాల గురించి తమ తల్లిదండ్రులకు, ఇంటి పరిసరాల్లో కూడా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ-వ్యర్థాలను సేకరించి సరిచేసి తిరిగి వినియోగించే విధానాన్ని అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. వెంకన్న, వై. సురేందర్, జి. అనిల్ కుమార్, ఏవీఎల్ కళ్యాణి, బి. కుమారస్వామి, ఎం. రాజు, కె. ప్రవీణ్, డి. పద్మ, పి. లలిత, జి. విజయభాస్కర్, కె. శ్రీకళ, సీఆర్పీలు, ఎన్సీసీ విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి

**▸▸నీలకంఠం హాస్పిటల్‌లో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయినింగ్ మంచిర్యాల జిల్లా సమావేశం**

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయినింగ్ సమావేశం నీలకంఠం హాస్పిటల్‌లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, బెల్లంపల్లి నియోజకవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం--2005 ప్రాధాన్యత, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై నాయకులు మాట్లాడారు.

**▸▸రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ...** సమాచార హక్కు చట్టం--2005 ప్రజలకు కల్పించిన ఒక ముఖ్యమైన హక్కు అని, ఈ చట్టం ద్వారా ప్రభుత్వ శాఖల్లో అందుబాటులో ఉన్న సమాచారాన్ని చట్టపరమైన విధానంలో పొందవచ్చని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలకు తమ హక్కులపై సరైన అవగాహన ఉన్నప్పుడే ప్రభుత్వ కార్యాలయాల నుంచి సమాచారాన్ని పొందేందుకు, తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. సమాచార హక్కు చట్టం--2005పై గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. చట్టంలోని నిబంధనలు, సమాచార దరఖాస్తు విధానం, నిర్ణీత సమయంలో సమాచారం అందని సందర్భాల్లో అనుసరించాల్సిన అప్పీల్ ప్రక్రియ గురించి ప్రజలకు తెలియజేయాలని సూచించారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయినింగ్ సభ్యులు ప్రజలకు చట్టబద్ధమైన మార్గదర్శకత్వం అందిస్తూ, సంస్థ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు

**▸▸జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి ఆర్. హరికృష్ణ (హరి బాబు) మాట్లాడుతూ...**
సమాచార హక్కు చట్టం--2005 ప్రజలకు తమ హక్కులను తెలుసుకునేందుకు, ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకతను కోరేందుకు ఉపయోగపడే ముఖ్యమైన చట్టమని తెలిపారు. అయితే ఈ చట్టం గురించి ప్రజల్లో మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు దరఖాస్తు చేసే విధానం, సంబంధిత ప్రజా సమాచార అధికారిని సంప్రదించే పద్ధతి, సమాచారం అందని సందర్భాల్లో చట్టప్రకారం మొదటి అప్పీల్, అవసరమైనప్పుడు తదుపరి అప్పీల్ చేసుకునే విధానం గురించి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సమాచార హక్కు చట్టం ఉపయోగాన్ని ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దిశగా కృషి చేయాలని సూచించారు. సంస్థ సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు సరైన సమాచారం అందించేందుకు, చట్టబద్ధమైన హక్కులపై అవగాహన పెంపొందించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయినింగ్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**▸▸బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు మాట్లాడుతూ...**
బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. ప్రజలు తమకు అవసరమైన ప్రభుత్వ సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానాలను తెలుసుకోవాలని, చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సంస్థ తరపున ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

**▸▸బెల్లంపల్లి నియోజకవర్గ కో-కన్వీనర్ దారావత్ రాజకుమార్ మాట్లాడుతూ...** సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో సంస్థ సభ్యులందరూ భాగస్వాములు కావాలని, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై చట్టబద్ధమైన విధానాల్లో ముందుకు సాగాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎస్. వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్. సోమలక్ష్మి, మంచిర్యాల జిల్లా కన్వీనర్ జీవన్ జోయల్, జిల్లా కో కన్వినర్ సింగతి పటేల్ సుధాకర్,జిల్లా కో-కన్వీనర్ జైపాల్ సింగ్, జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి ఆర్. హరికృష్ణ (హరి బాబు), జిల్లా కమిటీ సభ్యులు ఆర్. ప్రియదర్శిని, పి. రజిని, మాడవి వెంకటేష్, కొమ్ము రాజేష్, బెల్లంపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు, కో-కన్వీనర్ దారావత్ రాజకుమార్ పాల్గొన్నారు.సమాచార హక్కు చట్టం--2005పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తూ, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం, ప్రజలకు చట్టబద్ధమైన మార్గదర్శకత్వం అందించడం వంటి లక్ష్యాలతో సంస్థ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. సమాచార హక్కు చట్టం--2005ను సద్వినియోగం చేసుకుందాం... ప్రజల్లో అవగాహన పెంపొందిద్దాం... పారదర్శక పాలనకు తోడ్పడదాం.!




**▸▸మంచిర్యాల జిల్లా కన్వీనర్ జీవన్ జోయల్ మాట్లాడుతూ**
మంచిర్యాల జిల్లాలో సమాచార హక్కు చట్టం--2005పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సంస్థ తరపున సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాధారణ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు, ప్రజా నిధుల వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రజలకు తమ హక్కుల గురించి తెలియజేయడం, సమాచార హక్కు చట్టాన్ని బాధ్యతాయుతంగా వినియోగించేలా ప్రోత్సహించడం సంస్థ ప్రధాన లక్ష్యాల్లో భాగమని వివరించారు. జిల్లా కమిటీ సభ్యులు, మండల స్థాయి బాధ్యులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలపై చట్టబద్ధమైన మార్గాల్లో స్పందించాలని సూచించారు. సంస్థను జిల్లా స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని అన్నారు.

**▸▸రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్ సోమలక్ష్మి మాట్లాడుతూ**
సమాచార హక్కు చట్టం--2005పై మహిళలు, యువత, గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందాల్సిన సేవలు, సంబంధిత ప్రభుత్వ శాఖల వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని పొందే విధానాలపై ప్రజలకు మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకుని, చట్టబద్ధమైన మార్గాల్లో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందుకు రావాలని సూచించారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం సుమారు రూ. 1.62 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించి, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాంపూర్, చికెన్‌పల్లి, దూదేకులపల్లి, నందిగామ, ఆజంనగర్, బూర్కపల్లి, రాజీవ్‌నగర్, ఆముదాలపల్లి, ఎస్ఎం కొత్తపల్లి , శ్యామ్‌నగర్ తదితర గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఒక్కో భవన నిర్మాణానికి సుమారు రూ. 10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు నిధులు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించడం, చిన్నారులకు అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, గ్రామపంచాయతీలకు సొంత భవనాలను అందుబాటులోకి తీసుకురావడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసిన ఎస్పీ నరసింహ



**సూర్యాపేట, నేటిధాత్రి:** ఆర్మడ్ రిజర్వ్ నందు కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న రాంబాబు, రామారావు, అశోక్, బషీర్ లు నలుగురు ఏఆర్ హెడ్ కానిస్టేబుళుగా పదోన్నతి పొందారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణతో మెలగాలని తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్మడ్ డీఎస్పీ నరసింహ చారి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

# మలక్ పేట్ యశోదలో 85 ఏళ్ల వృద్ధుడికి అరుదైన శస్త్ర చికిత్స విజయవంతం




**కోదాడ, నేటిధాత్రి:** తీవ్రమైన జ్వరం, కడుపునొప్పి, వికారంతో బాధపడుతున్న సూర్యపేట జిల్లా చిలుకూరుకు చెందిన పుల్లయ్య (85) అనే వృద్ధుడికి మలక్ పేట్ యశోద ఆసుపత్రి వైద్యులు లాప్రోస్కోపిక్ పద్ధతిలో పిత్తాశయ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బాధితుడికి షుగర్, బీపి ఉన్నప్పటికీ వైద్య బృందం సమన్వయంతో ఈ సర్జరీ పూర్తి చేసింది. సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ గుత్తా శశిధర్ రెడ్డి పర్యవేక్షణలో పరీక్షలు చేయగా పిత్తాశయంలో 22 మి.మీ పెద్ద రాయి ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్. వెంకటేష్ శ్రీపతి ఆధ్వర్యంలో జనరల్ అనస్థీషియా ఇచ్చి లాప్రోస్కోపిక్ కొలిసిస్టెక్టమి సర్జరీ ద్వారా రాయిని తొలగించి ప్రాణాలు కాపాడారు. కడుపు నొప్పితో పాటు జ్వరం, చలి, వికారం ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర సూచనలు తెలిపారు.

# జల సంరక్షణలో ముదిగుంట గ్రామానికి ప్రశంసలు

**▸▸గ్రామ సర్పంచ్ ఆకుల రవిని అభినందించిన పంచాయతీరాజ్ కమిషనర్ దివ్యా దేవరాజన్**



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ముదిగుంట గ్రామంలో చేపడుతున్న జల సంరక్షణ కార్యక్రమాలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్యా దేవరాజన్ ప్రశంసించారు. బుధవారం నిర్వహించిన దృశ్యమాధ్యమ సమావేశంలో గ్రామంలో అమలు చేస్తున్న నీటి సంరక్షణ చర్యలను తెలుసుకుని, గ్రామ సర్పంచ్ ఆకుల రవిని అభినందించారు. త్వరలో ముదిగుంట గ్రామాన్ని సందర్శిస్తానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆకుల రవి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికీ ఇంకుడు గుంతల నిర్మాణం, భవనాల పైకప్పులపై వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, బోరుబావుల పునర్భరణ నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టడంతో పాటు, కొత్త ఊటకుంటలను నిర్మించి వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు

**ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే లక్ష్యం....** "బొట్టు బొట్టు ఒడిసిపట్టి ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలి" అనే లక్ష్యంతో గ్రామంలో జల సంరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు సర్పంచ్ వివరించారు. గతంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ముదిగుంట గ్రామం గురించి ప్రస్తావించిన విషయాన్ని, తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నిర్వహించిన 'ఎట్ హోమ్' కార్యక్రమానికి ఆహ్వానం అందిన విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. జల సంరక్షణ కార్యక్రమాల ద్వారా ముదిగుంట గ్రామం గుర్తింపు పొందడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేసి, గ్రామంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ దృశ్యమాధ్యమ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఇంజినీరింగ్ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, జైపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు, ముదిగుంట పంచాయతీ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్‌లో వీధి కుక్కల బెడద..




**▸▸బాలుడి దాడితో ఆందోళన.. చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల ఫిర్యాదు...**

**బాలానగర్, నేటిధాత్రి:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ గ్రామంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. బుధవారం ఉదయం ఓ బాలుడిపై కుక్కలు దాడి చేసిన ఘటనతో గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉదయం నడకకు వెళ్లే మహిళలు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా, దుకాణాలకు వెళ్లాలన్నా భయపడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. కుక్కలు గుంపులుగా రోడ్లపై సంచరిస్తూ వాహనదారులకు అడ్డుగా వస్తుండటంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో.. వార్డు సభ్యులు రాఘవేందర్, రొయ్యల సతీష్‌తో పాటు పలువురు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి జగన్ కు ఫిర్యాదు చేశారు. వీధి కుక్కల బెడదను నియంత్రించి, ప్రజలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**▸▸జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర**

**▸▸జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి: మిట్టపల్లి మధు**

**మంచిర్యాల, నేటిధాత్రి:** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, పత్రికా స్వేచ్ఛ సాధనలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి మధు అన్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చింతపండువాడలో ఉన్న టీడబ్ల్యూజేఎఫ్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మిట్టపల్లి మధు మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించి, అర్హులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా, సంక్షేమ పథకాలు కల్పించాలని కోరారు. అరవై ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు పింఛన్ సదుపాయం కల్పించడంతో పాటు, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యస్థ పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు వేతన భద్రత కల్పించాలని, మహిళా జర్నలిస్టులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని నాయకులు కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. జర్నలిస్టు సంఘాలన్నీ ఐక్యంగా పనిచేస్తూ హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్య గౌడ్, ఉపాధ్యక్షుడు కామెర వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోడూరి శ్రీనివాస్, సతీష్ చారి, శ్రీనాథ్, సందీప్, వేణుగోపాల్ గౌడ్, సుమన్, నేరెళ్ల నరేష్ గౌడ్, సురేందర్ తదితర జర్నలిస్టులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా?

**▸▸నల్లబెల్లిని కరువు మండలంగా ప్రకటించాలి**

**▸▸లేదంటే ప్రభుత్వ కార్యాలయాల దిగ్బంధం చేస్తాం**

**▸▸బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బానోతు సారంగపాణి**



**నల్లబెల్లి, నేటిధాత్రి:** సమయానికి వర్షాలు పడక, సాగునీరు అందక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించడం లేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బానోత్ సారంగపాణి విమర్శించారు. నల్లబెల్లి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు పెట్టుబడులు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. రైతు సంక్షేమం గురించి చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు, అనంతరం స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణకు పార్టీ శ్రేణులతో కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మండలంలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు పంట నష్టం, సాగునీటి కొరతపై సమగ్రంగా పరిశీలించి చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కరువు మండలాల ఎంపికలో మండలానికి జరిగిన అన్యాయంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. నల్లబెల్లి కరువు మండలంగా ప్రకటించి రైతులకు న్యాయం చేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించాలి. ప్రభుత్వం స్పందించకపోతే సంబంధిత శాఖల కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపడతాం. అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధిస్తాం ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం చేయడానికి బి ఆర్ఎస్ రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు. ఈ సమావేశంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, క్లస్టర్ బాధ్యులు ఇంగ్లీ శివాజీ, గందె శ్రీనివాస్ గుప్తా, మామిళ్ళ మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం చైర్మన్ పులి రమేష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు, మామిళ్ళ మోహన్ రెడ్డి, కొనకటి వీరమల్లు, నన్నేసాహెబ్, నాగెల్లి శ్రీను, పాండవుల రాంబాబు, నాగెల్లి ప్రకాశం, ఉడుత వీరన్న, కనకం నవీన్, మాటూరి హరీష్, బాష బోయిన రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# జానపద నృత్య పోటీల్లో ఇస్సీపేటకు ప్రథమ స్థానం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి జానపద నృత్య పోటీల్లో ఇస్సీపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ, వేములపల్లి పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన ఇస్సీపేట విద్యార్థులు ఈ నెల 30న భూపాలపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జానపద కళలు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని మండల విద్యాధికారి లింగాల కుమారస్వామి అన్నారు. కార్యక్రమానికి పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ అధ్యక్షత వహించగా, న్యాయ నిర్ణేతలు కె. ప్రవీణ్, కళ్యాణి, విజయ భాస్కర్ పాల్గొన్నారు.

# మహిళల చట్టాలపై అవగాహన అవసరం



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మహిళలు, చిన్నారుల రక్షణకు ఉన్న చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పారా లీగల్ వాలంటీర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మొగుళ్లపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూల్, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో చట్టాలపై అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేశారు. గృహహింస, వరకట్నం, పోక్సో, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు చట్టరీత్యా నేరాలని తెలిపారు. బాధితులు భయపడకుండా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉచిత న్యాయ సహాయం కోసం 15100, అత్యవసర సహాయం కోసం 112 నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.



# ప్రభావతమ్మను పరామర్శించిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి

**వనపర్తి, నేటిధాత్రి:** రేవల్లి మాజీ వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి తల్లి ప్రభావతమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తెలంగాణ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ ఎమ్మెల్యే సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ప్రభావతమ్మ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ధర్నా చౌక్ ఎత్తేసి.. ఇప్పుడు ప్రజాస్వామ్యమా?

- బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు
- ఓటు హక్కు పరిరక్షణే కాంగ్రెస్ పోరాటం.. రైళ్ల కేటాయింపులో కేంద్రం వివక్ష తగదు



హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజాస్వామ్యం, నిరసన తెలిపే హక్కుల గురించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు గతంలో ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గతంలో నిరసనలకు అవకాశం లేకుండా చేసినవారే ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధర్నా చౌక్‌ను పునరుద్ధరించి ప్రజలకు నిరసన తెలిపే అవకాశం కల్పించిందని తెలిపారు.

## ఓటు హక్కు కోసం పోరాటం

నవంబరు 2న హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాదయాత్ర నేపథ్యంలో మంత్రి మాట్లాడుతూ.. కేంద్రంలో నిరసనలకు ఆటంకాలు కల్పిస్తూ, రాష్ట్రంలో పాదయాత్రలు చేయడం ఏమిటని బీజేపీని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో అన్ని పార్టీలకు సమానంగా నిరసన తెలిపే హక్కు ఉండాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా సమగ్ర పునఃపరిశీలన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు. అర్హులందరికీ ఓటు హక్కు దక్కే వరకు పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

## రైళ్ల కేటాయింపులో వివక్ష వద్దు

నవంబరు 1న ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించనున్న ర్యాలీకి వెళ్లేందుకు రైళ్లు కేటాయించాలని కోరినా కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదని పొంగులేటి విమర్శించారు. తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల్లో కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, కార్యకర్తలకు రవాణా సదుపాయాల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైల్వేలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ సొత్తు కాదని, ప్రజల ఆస్తి అని వ్యాఖ్యానించారు. రాజకీయాలకు అతీతంగా రైళ్లను కేటాయించాలని కోరారు.

## ఆధారాలతో ప్రశ్నిస్తాం

ఎస్ఐఆర్, రైల్వే శాఖతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్ణయాలపై ఆధారాలతో ప్రశ్నలు లేవనెత్తుతామని మంత్రి తెలిపారు. అర్హులైన ఓటర్ల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం కల్పించే అంశాలపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలను బుధవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించారు.

# ఖైదీల విడుదలపై పోలీసుల నిఘా!

- సీఐడీలో ఏడు డిజిటల్ సేవలు ప్రారంభం
- 15 సెకన్లలో ముఖ గుర్తింపు.. ఫోన్‌తోనే వేలిముద్రల సేకరణ



హైదరాబాద్, నేటిధాత్రి:
నేర దర్యాప్తును వేగవంతం చేసేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఏడు డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. డీజీపీ సీవీ ఆనంద్ మంగళవారం వీటిని ప్రారంభించారు. జైళ్ల నుంచి విడుదలయ్యే ఖైదీల సమాచారాన్ని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు చేరవేసే జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. 9.8 లక్షలకుపైగా ఫొటర్లతో రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా 15 సెకన్లలో ముఖాలను గుర్తించే సదుపాయం కల్పించారు. నేరస్థలాల్లో వేలిముద్రలను ఫోన్‌తో సేకరించే యాప్‌ను కూడా ప్రారంభించారు. రాష్ట్రంలోని 35 భరోసా కేంద్రాలను అనుసంధానించడంతోపాటు, ప్రజాభిప్రాయ సేకరణకు ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దర్యాప్తు ప్రమాణాల పెంపునకు ఐదు సంపుటాల మార్గదర్శకాలను రూపొందించారు. ఈ సేవలతో నేర నియంత్రణ, దర్యాప్తు మరింత సమర్థంగా సాగుతాయని అధికారులు తెలిపారు.

# టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుళ్ల రవి!



- రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి
- నియామక ఉత్తర్వులు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట, నేటిధాత్రి:
టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వర్ధన్నపేట మండలం కొత్తపల్లికి చెందిన తుళ్ల రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా హనుమకొండ సుబేదారిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆయనకు నియామక ఉత్తర్వుల ప్రతిని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాగరాజు సూచించారు. ఎస్సీ విభాగాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తూ, కాంగ్రెస్ ఆశయాలు, సిద్ధాంతాలను



ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి పార్టీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకన్నగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, ఐనవోలు మాజీ చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, కొత్తపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ఐఎన్‌టీయూసీ నాయకులు పోశాల మధుకర్‌గౌడ్, దీకొండ ఉపేందర్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరి, దుబ్బ అంజన్న, దామర ప్రశాంత్, మల్లెపాక సమ్మయ్య, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# జోరు వానలోనూ రక్తదానానికి పోటెత్తిన అభిమానులు!

## పొంగులేటి జన్మదినం సందర్భంగా ఖమ్మంలో శిబిరం




ఖమ్మం, నేటిధాత్రి:
మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేశారు. తలసేమియా బాధిత చిన్నారులు, అత్యవసర రోగులకు అండగా నిలవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసం.. నిరుద్యోగులకు క్షమాపణ చెప్పాలి!





- రేవంత్ సర్కారుకు ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్
- ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలి

దేవరుప్పుల, నేటిధాత్రి:
ఉద్యోగాల పేరుతో హామీలిచ్చి నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం జనగామ జిల్లా దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్‌లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు, సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.

## ఓటుతోనే ప్రభుత్వానికి సమాధానం

అర్హులైన ప్రతి పట్టభద్రుడూ ఓటు నమోదు చేసుకోవాలని ఎర్రబెల్లి పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు కీలకమైన ఆయుధమని, ప్రభుత్వ పనితీరుపై ప్రజలు తమ అభిప్రాయాన్ని ఓటు ద్వారా తెలియజేయాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## పట్టభద్రుల సమస్యలను వినిపించాలి

నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు ఉపాధి, రైతులకు సాగునీరు, మహిళలకు సంక్షేమం అందించడంలో ప్రభుత్వం ఎంతవరకు హామీలు నెరవేర్చిందో ప్రజలు ప్రశ్నించాలని సూచించారు. పట్టభద్రుల సమస్యలను మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలంగా వినిపించేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలు వేదిక కావాలని పేర్కొన్నారు.

## ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

ఓటరు నమోదు విషయంలో నిర్లక్ష్యం చేయకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా పేర్లు నమోదు చేసుకోవాలని ఎర్రబెల్లి కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి నమోదు ప్రక్రియను విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు 'పీఎస్ఆర్ యువనేస్తం' భరోసా!



- ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగావకాశాలు కోల్పోకూడదనే సంకల్పం
- పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆలోచనకు ప్రశంసలు

నేటిధాత్రి ప్రత్యేక కథనం:
ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యం ఉన్నా.. కోచింగ్ ఫీజులు, హాస్టల్ ఖర్చులు భరించలేక ఎంతోమంది నిరుద్యోగ యువత వెనుకబడుతున్నారు. ప్రతిభ, పట్టుదల ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు వారి ఆశయాలకు అడ్డంకిగా మారుతున్నాయి. ఇలాంటి యువతకు అండగా నిలిచి, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 'పీఎస్ఆర్ యువనేస్తం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

## ఆర్థిక భారం లేకుండా శిక్షణ

ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యే నిరుద్యోగులకు కోచింగ్ ఖర్చులు ప్రధాన సమస్యగా మారుతున్నాయి. ప్రైవేటు సంస్థల్లో శిక్షణ పొందేందుకు వేలాది రూపాయలు వెచ్చించాల్సి రావడం, ఇతర ప్రాంతాలకు వెళ్లి హాస్టళ్లలో ఉండాల్సి రావడం పేద, మధ్యతరగతి కుటుంబాల యువతకు భారంగా పరిణమిస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగావకాశాలకు దూరం కాకూడదనే ఆలోచనతో పీఎస్ఆర్ యువనేస్తం ద్వారా ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించే కార్యక్రమాన్ని చేపట్టారు.

## యువతకు చేయూత.. భవిష్యత్తుకు బాట

ఆన్‌లైన్ శిక్షణ ద్వారా యువత తమ ప్రాంతాల్లోనే ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం లభిస్తుంది. కోచింగ్, ప్రయాణం, వసతి ఖర్చుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు ఉద్యోగ సాధనపై ఎక్కువగా దృష్టి సారించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుంది. ప్రతిభ ఉన్న నిరుద్యోగులకు సరైన మార్గదర్శకత్వం అందితే ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయి.

## సేవా దృక్పథంతో ముందడుగు

నిరుద్యోగ యువత అవసరాలను గుర్తించి, వారి అభ్యున్నతికి తోడ్పడాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, పోటీ పరీక్షల్లో రాణించేలా ప్రోత్సహించడమే ఇటువంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిరుద్యోగ యువతకు అండగా నిలిచే ఈ ప్రయత్నం మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# ప్రజల జీవితాల్లో మార్పే ఏఐ లక్ష్యం!

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం ప్రధాన లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగాన్ని పెంచి, ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు ఏఐ సాంకేతికతను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో 'ఏఐ సాక్షమ్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు.

## కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలి

ప్రభుత్వ సేవల కోసం రైతులు, పింఛనుదారులు, ఇతర ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి మారాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఏఐ వినియోగంతో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు వేగంగా పూర్తవుతాయని, అధికారులు ఆదా చేసిన సమయాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి కేటాయించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు నిర్ణీత సమయంలో అందేలా వ్యవస్థలను మెరుగుపరచాలని దిశానిర్దేశం చేశారు. సాంకేతికతను కేవలం పనుల వేగం పెంచేందుకే కాకుండా, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు ఉపయోగించుకోవాలని తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలులోనూ ఏఐ

ప్రభుత్వ పథకాల అమలును మరింత సమర్థంగా పర్యవేక్షించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా? ఎక్కడైనా అర్హులు ప్రయోజనాలకు దూరమవుతున్నారా? అనే అంశాలను గుర్తించేందుకు ఈ సాంకేతికత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రజాధనం వినియోగం, వివిధ ప్రాజెక్టుల వ్యయాల విశ్లేషణలోనూ ఏఐ సేవలను వినియోగించుకోవచ్చన్నారు. తద్వారా ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత పెరగడంతో పాటు వనరులను సమర్థంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

## విద్యుత్ రంగంలోనూ కీలక వినియోగం

విద్యుత్ డిమాండ్‌ను ముందుగానే అంచనా వేయడం, విద్యుత్ పరికరాల్లో తలెత్తే లోపాలను గుర్తించడం వంటి అంశాల్లో ఏఐ కీలకంగా ఉపయోగపడుతుందని భట్టి విక్రమార్క చెప్పారు. సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం ద్వారా సేవల్లో అంతరాయాలను తగ్గించవచ్చని వివరించారు. ప్రభుత్వ శాఖల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా పనితీరును మెరుగుపరచాలని అధికారులకు సూచించారు.

## సమయం ఆదా.. పనుల్లో నాణ్యత

ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికల తయారీ వంటి పనుల్లో ఏఐ వినియోగం ద్వారా సమయాన్ని ఆదా చేయవచ్చని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అయితే ఏఐ రూపొందించిన సమాచారం, నివేదికలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించుకోవాలని స్పష్టం చేశారు. సాంకేతికతపై పూర్తిగా ఆధారపడకుండా, అధికారుల పరిశీలనతోనే తుది నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఏఐ వినియోగంలో తప్పులు తలెత్తినప్పుడు బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు.

## వ్యక్తిగత సమాచార భద్రతకు ప్రాధాన్యం

ప్రజల వ్యక్తిగత సమాచార భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని భట్టి విక్రమార్క హెచ్చరించారు. ఏఐ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కొత్త సాంకేతిక విధానాలను వెంటనే అన్ని విభాగాల్లో అమలు చేయకుండా, ముందుగా చిన్నస్థాయిలో ప్రయోగాత్మకంగా పరిశీలించాలని సూచించారు. వాటి పనితీరు, ప్రయోజనాలు, భద్రతపై స్పష్టత వచ్చిన తర్వాతే విస్తరించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

## ప్రజలకు మెరుగైన సేవలే విజయానికి కొలమానం

ఏఐ వినియోగం వల్ల ప్రభుత్వ పనుల్లో వేగం పెరగడంతో పాటు ప్రజలకు సేవలు మరింత సులభంగా అందాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, పారదర్శకమైన పాలన అందించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, సమస్యలను సకాలంలో పరిష్కరించడం, ప్రభుత్వ వ్యవస్థల్లో జవాబుదారీతనాన్ని పెంపొందించడమే ఏఐ విజయానికి అసలైన కొలమానమని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# అరెస్టు చేయకుండా ఉండేందుకు రూ.10 లక్షల డిమాండ్!

- బంజారాహిల్స్ ఎస్ఐ విజయ్‌పై ఏసీబీ కేసు
- చీటింగ్ కేసులో నోటీసుల పేరుతో డబ్బులడిగినట్లు ఆరోపణలు




హైదరాబాద్, నేటిధాత్రి:
చీటింగ్ కేసులో అరెస్టు చేయకుండా ఉండేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు వచ్చిన ఫిర్యాదుతో బంజారాహిల్స్ ఎస్ఐ విజయ్‌పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఫార్చ్యూన్ 99 హోమ్స్ అధినేత రోసిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు చేపట్టారు. ప్లాట్ల విక్రయం పేరుతో మోసాలకు సంబంధించిన కేసులో తనను అరెస్టు చేయకుండా ఉండేందుకు ఎస్ఐ డబ్బులు అడిగినట్లు ఆయన ఆరోపించారు.
తాను రూ.10 వేలకు మించి ఇవ్వలేనని చెప్పినప్పటికీ, పాత కేసుల విచారణ పేరుతో పిలిపించి రూ.లక్ష ఇవ్వాలని ఎస్ఐ డిమాండ్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో రోసిరెడ్డి ఏసీబీని ఆశ్రయించగా, అధికారులు ఎస్ఐ విజయ్‌ను అరెస్టు చేసినట్లు సమాచారం.
ఈ వ్యవహారంలో ఇతర అధికారుల పాత్ర ఏమైనా ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఉన్నతాధికారుల ప్రమేయంపై అధికారిక నిర్ధారణ వెలువడాల్సి ఉంది

# తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు!

## కీలక శాఖలకు కొత్త అధికారులు.. పలువురికి అదనపు బాధ్యతలు




హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో పాలనా యంత్రాంగంలో ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ బదిలీలు, పోస్టింగ్‌ల ఉత్తర్వులు జారీ చేసింది. జయేశ్ రంజన్‌కు పర్యావరణం, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించగా, వికాస్ రాజ్‌కు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. నవీన్ మిట్టల్‌కు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల బాధ్యతలు కేటాయించింది.
శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ (దేవాదాయ) శాఖ, ఏ.వాణి ప్రసాద్‌కు క్రీడలు, హెరిటేజ్ తెలంగాణ బాధ్యతలు అప్పగించింది. రాహుల్ బొజ్జాకు గిరిజన సంక్షేమ శాఖ అదనపు బాధ్యతలు కేటాయించగా, కె. ఇలంబర్తిని రవాణా శాఖ కార్యదర్శిగా నియమించింది.
సర్ఫరాజ్ అహ్మద్‌కు జీహెచ్‌ఎంసీతో పాటు సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల అదనపు బాధ్యతలు అప్పగించింది. శృతి ఓజాకు మహిళా, శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖల బాధ్యతలు కేటాయించింది. ముషర్రఫ్ అలీ ఫారూఖీకి ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ బాధ్యతలు అప్పగించింది. డాక్టర్ సంగీత సత్యనారాయణను మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నియమించింది. జితేష్ వి. పాటిల్‌కు టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఆర్‌ఈడీసీఓ బాధ్యతలు అప్పగించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు పేరుతో ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి.

# గొడవ ఆపబోయి.. మహిళ మృతి!

## నేరళ్ల తండాలో కర్రతో దాడి చేసినట్లు ఆరోపణ



గాంధారి, నేటిధాత్రి:
పశువును కట్టేసే స్థలం విషయంలో ఇద్దరు మహిళల మధ్య జరిగిన గొడవను అడ్డుకునేందుకు వెళ్లిన మాదిరి బాయి (55) దాడికి గురై మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం.. నేరళ్ల తండాలో ఇద్దరు మహిళల మధ్య వాగ్వాదం తీవ్రం కావడంతో మధ్యలోకి వెళ్లిన మాదిరి బాయిపై కర్రతో దాడి జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆమెను గాంధారిలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999